క్లుప్తంగా

పథకాలను ప్రజలకు చేరువ చేయాలి



సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో రామారావు

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు చేరువ చేయాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. మండలంలోని కేధారిపురం గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పౌర సేవల రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, వలంటీర్లు తమకు కేటాయించిన 50 ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి అవసరమైన వసతులు అడిగి తెలుసుకోవాలన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ సీలాపు సారధిరెడ్డి ఉన్నారు.

'మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి'



మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

ఇచ్ఛాపురం రూరల్: డ్వాక్రా సంఘాల్లోని పొదుపు నిధులతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సెర్ప్ ఏపీఎం సనపల ప్రసాదరావు ఆకాంక్షించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోఏలతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇన్సూరెన్స్ కార్యక్రమంలో భాగంగా పీఎం జేజేబీవై, ఎస్‌బీవై అర్హత కలిగిన మహిళలు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. తొమ్మిది మంది సభ్యులు ఉన్న సంఘాలకు స్త్రీనిధి రుణాల రూపంలో రూ.4.50 లక్షలు ఉపయోగించుకునేందుకు అవకాశం ఉందని తెలియజేశారు. సమావేశంలో సీసీలు ఎ.రామకృష్ణ, మోహనరావు, సీవో విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కంచిలి: మండలంలోని పెద్ద శ్రీరాంపురం పంచాయతీ పరిధి చిన్న శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యోగేంద్ర న్యూరో బ్లాస్టోమా అనే కేన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ చిన్నారి వైద్యానికి సోంపేట మండలం గొల్లవూరు గ్రామానికి చెందిన గొల్లవూరు సమైక్య సేవ సమితి సభ్యులు, ఇచ్ఛాపురం డిగ్రీ కళాశాల లెక్చరర్ శివకుమార్‌లు రూ.16,100లు ఆర్థిక సాయం గురువారం అందించారు. వీరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

'నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి'



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

కంచిలి: వలంటీర్లు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి సూచించారు. మండలంలో కంచిలి, తలతంపర సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్నటువంటి వలంటీర్ల పోస్టులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారికి గురువారం నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థినికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఈవో లక్ష్మణరావు తదితరులు

మందస: మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామానికి చెందిన రోక్కళ్ల జ్యోతి అనే విద్యార్థిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న జ్యోతి పేద కుటుంబానికి చెందినది కావడంతో చికిత్సకు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో జ్యోతి పరిస్థితిని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మండలంలోని ఉపాధ్యాయులకు సోషల్ మీడియా ద్వారా, వ్యక్తిగతంగా తెలియజేసి, విరాళంగా రూ.38వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని జ్యోతి తల్లి లక్ష్మికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మఠ్రిపాటి లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయులు నల్ల ఢిల్లేశ్వరరావు, పొందర రఘుమణి, దువ్వు వైకుంఠరావు, ప్రభాకర్ పట్నాయిక్, బొమ్మాళి రాజేష్, పీఎంసీ గున్న కవిత, వైస్ చైర్‌పర్సన్ భారతి తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేట గ్రామంలో...



మందస పట్టణంలోని కొత్తవీధిలో...



వజ్రపుకొత్తూరు రూరల్: గుళ్ళలపాడులో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న నాయకులు

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి గ్రామంలో...

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కంచిలి: పెద్దశ్రీరాంపురంలో అభిప్రాయ సేకరణ చేస్తున్న పిరియా సాయిరాజ్



కంచిలి: పెద్ద శ్రీరాంపురంలో ఒక ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న పిరియా సాయిరాజ్



వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి గ్రామంలో...



ఇచ్ఛాపురం రూరల్: ముచ్చింద్ర గ్రామంలో...

ఫిష్ ల్యాండింగ్ కేంద్రాన్ని

హార్బర్‌గా మారుస్తాం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు: గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మూలపేట పోర్టుతో పాటు మంచినీళ్లపేట ఫిష్ ల్యాండింగ్ కేంద్రాన్ని పూర్తిస్థాయి హార్బర్‌గా మారుస్తామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలియజేశారు. మండలంలోని కొత్తపేటలో సర్పంచ్ అంబటి శ్రీను ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అందిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలియజేశారు. మత్స్యకారులంతా తమ పిల్లలను చక్కగా చదివించాలని, కుటుంబాల తలరాతను మార్చేది ఒక్క చదువేనని పేర్కొన్నారు. చదువులో రాణిస్తే ఉత్తమ భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు. మూలపేట పోర్టు వల్ల వచ్చే పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఎన్నికలకు ముందు మరలా చంద్రబాబు మోసాలకు తెరతీస్తాడని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చంద్రబాబుకు అధికారం ఇస్తే జన్మభూమి కమిటీలతో పీక్కుతింటాడని దుమ్మెత్తిపోశారు. అనంతరం స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుంటు మాకయ్య, ఉప సర్పంచ్ గుంటు గురువులు, మాజీ సర్పంచ్ అంబటి రాజులు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ, తహసీల్దార్ బి.అప్పలస్వామి, పార్టీ మహిళా విభాగం కన్వీనర్ గంగెట్ల గున్నమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జిలు దున్న బాలరాజు, టి.వరదరాజు, కర్ని శ్రీను, చింత హేమారావు, ఎస్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు



విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

మందస: మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం సమీపంలో ఉన్న గురుకులంలో గురువారం అటల్ కమ్యూనిటీ వేడుకల్లో భాగంగా విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, కమ్యూనిటీ డేలో పాల్గొన్న విద్యార్థినిలకు పార్టిసిపెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘుపాత్రుని సుభాషిణి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి అటల్ ఇన్‌చార్జి బి.శ్రీలత మాట్లాడుతూ అటల్ ల్యాబ్ ప్రాముఖ్యత, వినియోగించుకునే విధానం వివరించారు. సాంకేతికను వినియోగించుకుని కొత్త అన్వేషణలకు పునాదులు వేయాలన్నారు. కార్యక్రమంలో స్టెమ్ టీమ్ మెంబర్లు బి.ప్రమీల, యు.సంధ్యారాణి, పి.పుణ్య, బి.సునీత, కె.నాగావళి, వరలక్ష్మి, పి.చిన్నబాబు, వి.శ్రీదేవి, మెంటర్ వై.ఢిల్లీరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న సాయిరాజ్ తదితరులు

- పిరియా సాయిరాజ్
- జె.భైరిపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

కంచిలి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని డోలగోవిందపురం సచివాలయం పరిధి జె.భైరిపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిచారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ ఇందుగు అరుణాకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు గన్ని లక్ష్మీబాయి, వైఎస్సార్‌సీపీ నేత ఇందుగు సీతారాం, డోలగోవిందపురం సర్పంచ్ హృషికేశ్‌పాత్రో తదితరులు పాల్గొన్నారు.

'పన్ను వసూళ్లలో సరికొత్త అధ్యాయం'



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు

కవిటి: మండలంలో ఏకైక మేజర్ పంచాయతీగా పన్ను, పన్నేతర వసూళ్లలో కవిటి రికార్డు సృష్టించిందని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. రూ.20,60,000ల వసూళ్లలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది కృషి విశేషమైనదన్నారు. వీటిలో రూ.15 లక్షలు పన్నులు, రూ.5,60,000 పన్నేతర వసూళ్లుగా ఉన్నాయన్నారు. వీటితో పాటు రూ.29,06,710 నిధుల వ్యయంతో బోరువెల్స్, సీసీ డ్రెయిన్స్, సీసీరోడ్లు తదితర పనులు నిర్వహించామని తెలియజేశారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ ఈజీ జి.వీరభద్రస్వామి, విస్తరణాధికారి శివాజీపాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

'ఐడీ నంబర్లతో జీతాలు చెల్లించాలి'



ఎస్‌టీవోకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ సంఘ ప్రతినిధులు

కంచిలి: హిందీ ఉపాధ్యాయులకు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం వెంటనే ఐడీ నంబర్లు మంజూరు చేసి, జీతాలు చెల్లించాలని సోంపేట ఎస్‌టీవో బి.కల్యాణ చక్రవర్తికి మండల పీఆర్టీయూ అధ్యక్షుడు వై.శంకరరావు, ప్రధాన కార్యదర్శి డి.తారకేశ్వరరావులు కోరారు. ఈ మేరకు గురువారం వినతిపత్రం అందజేశారు.

వారం రోజుల్లో ఐడీ నంబర్లు మంజూరు చేయని పక్షంలో ఎస్‌టీవో ఆఫీస్ ఎదురుగా ఈనెల 27వ తేదీ నుంచి ధర్నాకు పిలుపునిస్తూ నోటీసు ఇచ్చారు. వారితో పాటు సోంపేట మండల అధ్యక్షుడు దాలిబంధు, జిల్లా ఉపాధ్యక్షుడు దుద్ది బాలరాజు, ముప్పన సోమేశ్వరరావు, రాష్ట్ర బాధ్యుడు పి.రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



సోంపేట: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేటలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణపై కోటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి ఎస్.బుచ్చోడు, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సర్పంచ్ రాంపాత్రుని సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: స్థానిక అగ్నిమాపక కార్యాలయం ఆవరణలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు వేడుకలు అగ్నిమాపక శాఖాధికారి ఎస్.వరహాలు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శకటం పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం జరుగుతుందని బారువ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీం భాషా, బారువ సర్పంచ్ యర్ర రజనీ అన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వాడపాలేం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.రాజు, ప్రోగ్రాం అధికారులు సీతారాం, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు

నందిగాం: టెక్కలి నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ గురువారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. మూలపేట పోర్టుతో టెక్కలి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. వీటితో పాటు జిల్లావ్యాప్తంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం అంకురార్పన చేయడం ఆనందదాయకమన్నారు. ముఖ్యంగా ఆఫ్‌షోర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చేస్తున్న కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సీఎంకు ప్రజలంతా రుణపడి ఉంటారని వెల్లడించారు.


ప్రమాద స్థలం పరిశీలన



ప్రమాదం జరిగిన షాపులను పరిశీలిస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కాశీబుగ్గ భగవతి థియేటర్ దారిలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటన దురదృష్టకరమని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్, వార్డు కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, నాయకులు మల్లా శ్రీనివాసరావు, డబ్బీరు నాగు, తలగాన నరసింహమూర్తి, చిరంజీవులు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి విద్యార్థినికి సాయం



కల్యాణి కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన పేదింటి విద్యార్థిని కర్రి కల్యాణి చదువుకు రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని హైదరాబాద్‌కు చెందిన చింతామణి అమ్మవారి ట్రస్టు ప్రకటించింది. ఈ మేరకు కల్యాణి తల్లిదండ్రులకు ట్రస్టు ఎంపిక కమిటీ పెద్దలు ప్రకటించిన మొత్తాన్ని గురువారం అందించారు. తమ కుమార్తె చదువుకు ఉదారంగా సాయాన్ని అందించి చింతామణి అమ్మవారి ట్రస్టు సభ్యులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తంగా..

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

టెక్కలి: కోటబొమ్మాళి మండలం కిష్టపురం గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

నూర్పిడి యంత్రం బోల్తా



బోల్తా పడిన నూర్పిడి యంత్రం

టెక్కలి రూరల్: స్థానిక తొలుసూరుపల్లి గ్రామ సమీపంలో గురువారం నూర్పిడి యంత్రం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలవ్వకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. తొలుసూరుపల్లి గ్రామం వైపు ట్రాక్టర్ ముందు భాగానికి నూర్పిడి యంత్రాన్ని కట్టి తీసుకొని వెళ్తుండగా గ్రామ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. అయితే అదే సమయంలో పైన ఉన్న వ్యక్తులు కిందికి దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

25న సర్వసభ్య సమావేశం

కంచిలి: ఈనెల 25వ తేదీన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబోయే సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవ్వాలని కోరారు.

పరామర్శ

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి తిలక్‌నగర్‌కు చెందిన సదాశివుని ప్రసాదరావు, హరినారాయణల కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, నాయకులు గురువారం పరామర్శించారు. వారి తల్లి ఇటీవల మరణించడంతో ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, బెల్లాల శ్రీను, బిరాటి వల్లభ, నాగు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య సంబరాలకు ఆహ్వానం

కాశీబుగ్గ: తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక, ఎస్‌వీ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జాతీయ సాహిత్య సంబరాల్లో పాల్గొనాలని పలాసకు చెందిన సీనియర్ రచయిత, జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తికి గురువారం ఆహ్వానం అందింది. తాను రచించిన మన సంస్కృతి సంప్రదాయాలు కవితా సంకలనాన్ని జాతీయ సాహిత్య సంబరాలు సందర్భంగా విడుదల చేసే సంకలనంలో ప్రచురిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారని ఆయన వెల్లడించారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు'

సోంపేట: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు సరికాదని సీపీఎం పార్టీ నాయకులు అన్నారు. పట్టణంలో ప్రచార భేరి యాత్రను గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు తెలియజేస్తూ కర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

నందిగాం: మండలంలోని నందిగాం పంచాయతీ కొండపేటకు చెందిన చిప్పాడ మోహనరావు ఇటీవల మృతి చెందారు. దీంతో అతనికి మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలును ఆయన భార్య హేమలతకు జేసీఎస్ మండల చైర్మన్ జడ్యాడ జయరాం చేతులమీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నిరంజన్, బెండి బాబూరావు, నరసింహులు, కామేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.